16 పేజీలు అణా: సం|| చందా రు 4: R. No. M. 1532.

# జమీన్ రైతు

—సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 17—5—40. | సంచిక 20

ఈ వారంలో—

1. నెల్లూరు మున్సిపాలిటీ.
2. సినిమా.
3. దర్శినీపుల గతిఏమి?.
4. లక్ష్మీనోట్.
5. జర్మనీ విజృంభణ.
6. అరెస్టులు అంశేలు.

# భయంకర జర్మనీ విజృంభణ

## హాలెండు, లగ్జెంబర్గు దేశాలను జర్మనీ ఆక్రమించింది

### బెల్జియం యింకా లొంగలేదు.

**బ్రిటిషుమంత్రివర్గంలో మార్పు:**

దక్షిణనార్వేలో బ్రిటిషువారికి పరాజయ సంభవించేటప్పటికె యింగ్లాండుఅంతా వుడు కెత్తిపోయింది. లేబరుపార్టీవారు లిబరల్ పార్టీ: నెవిల్లీ చేంబర్లీనుగారి మంత్రిత్వాన్ని అ... వంగా విమర్శించారు. ఈయనమంత్రిత్వ ... లసిందేనన్నారు. లాయిడ్ జార్జి, చేంబర్లీను ప్రధానమంత్రిత్వ పదవికి రాజీనామాయిస్తే దే... నికి గొప్పఉపకారం చేసినట్లవ్వాడు. సమయా... కూలంగా చేంబర్లీను తన పదవికి రాజీనామ యిచ్చాడు. ఆయనస్థానే విన్‌స్టెన్ చర్చిల ప్రధానమంత్రి అయినాడు. నూతన రాజ్యాంగ మంత్రివర్గాన్ని, యుద్ధ మంత్రివర్గాన్ని యేర్పాటు చేశాడు. లేబరుపార్టీవారగు అట్లీ, గ్రీన్‌వుడ్, సింక్లేయర్లు యీ మంత్రివర్గంలో చేర్చబడ్డారు. చేంబర్లీను యుద్ధమంత్రివర్గంలో వున్నాడు. ఇంత వరకూ భారతమంత్రిగా నున్న జెట్లండు మారి పోయి యల్. యస్. ఆమెరి ఆయనస్థానే వచ్చాడు. ఈలా బ్రిటిషు మంత్రివర్గం పూర్తిగ మారిపోయింది.

**జర్మనీ దండయాత్ర:**

ఎప్పుడైతే చేంబర్లీనుగారిమీద విమర్శ కాళ... వర్షము పార్లమెంటులో ప్రారంభమైందో, ఇం... గ్లండులో ప్రభుత్వము నడుపువారు తమ... శాము తెప్పుకుంటువ్నారని, వారిలో ఐక... క్యము సన్నగిల్లినదని, తాను ఏదేశముమీదకై నక దూకపలెనం టే, ఇదేను మయమనుకొ... హిట్లరు. పార్లమెంటులో చర్చిలు మా... టూ "మనకు విమానబలము తక్కువ"... యూడు ముక్కలను హిట్లరు విని, ... తనకన్న తక్కువదేవని స్థిరపరుచు... ఆమీద అనాంతరంగా హిట్లరు... నుండే తాను "మీ శాటస్థ్యమును ... కలుగనియ్యను" అని ఆ దేశ మా...

...నముల స్నుహాను తెచ్చుకొనకయే, 10 తేదీనాడు తెల్లవారుఝామున 3 గంటలకు ఒకేసారి హాలెండు, బెల్జియం, లగ్జెంబర్గు దేశాలపై దాడి వెడలినాడు. మిత్రమండలివారు హాలెండు, బెల్జియంల నాక్రమించి తనమీద దారుణ యుద్ధము చేయ సంకల్పించినట్లు తనకు రూఢివార్త వచ్చినదనియూ, దానిమీద తాను హాలెండు, బెల్జియం దేశముల శాటస్థ్య భంగము కలుగకుండ కాపాడుటకై తనసైన్యముల నాదేశముల నాక్రమించమని ఉత్తర్వు గావించినట్లును, తన పైశాచిక దూరాయిష్ట దండయాత్రను సమర్థించాడు కాని దీనిని నమ్మినవాళ్ళు కనబడలేదు.

**హాలెండు బెల్జియం యుద్ధం:**

మొట్టమొదట 10 తేదీ ఉదయమున 15 హేంకర్ బాంబర్ విమానాలున్నూ, 23 యితర విమానాలున్నూ, 6 వేల మీటర్ల వేగంతో రైన్ మీదుగా పశ్చిమంగా వెరిగి హాలెండులో కొరబడినవి. రబ్బరు బోట్లలోగూడ సైనికులుదిగారు. జర్మను సైనికులు పారచూట్ల (గాలిగొడుగుల లేక గాలిబుంగల) ద్వారా, డచ్చి యూనిఫారంలోను, మిత్రమండలివారి యూనిఫారంలోను, మతగురువులు, రైతులయూనిఫారములోను, దిగుచున్నారు. ఇట్టివారిని ఎక్కడ జిక్కిన వారి నక్కడనే కాల్చిచంపుడని ప్రభుత్వంవారాజ్ఞాపించారు.

హాలెండు బెల్జియములపై దురాక్రమణ జరిగనే హాలెండుదేశపు విల్‌హెల్మినారాణి, బెల్జియం రాజగు లియపాల్డోరాజా మిత్రమండలి సహాయమును కోరుమన్నట్లు లండనుకు తెలియబర్చారు. అందులకు జవాబుగా మిత్రమండలివారు తాము సంపూర్ణంగా సహాయం చేయనిశ్చయించామని తెలియ బరుచుచూ, హాలెండు బెల్జియం రణరంగాలలో బ్రిటన్ ఫ్రాన్సు సైన్యములు బంపి యుద్ధాన్ని దారుణంగా జరుపుచున్నట్లు ప్రకటించారు.

జర్మను సైనికులు విల్హెల్మి నారాణిని పట్టుకొన ప్రయత్నము జరుపగా, యీ దారుణ సంఘటనను తప్పించుకొనుటకై ఆమె బ్రిటిషువారి కాపలలో సురక్షితముగా 13 వ తేదీన లండను చేరినది. ఈ మాదిరిగానే లగ్జెంబర్గు రాణి పారిస్ లోని ఒక హోటలులో తల దాచుకుంటున్నది.

**యుద్ధపు డైరి:**

**10 వ తేది**

ఈ రోజున డచ్చి విమానకేంద్రాలపై శత్రువిమానదాడి జరిగినది. డచ్చి సైనికులు ప్రతిఘటించారు. జర్మనులు ముందు సాగిరాకుండా వుండుటకై కాలువల కట్టలను, బ్రిడ్జీలను చాలాచోట్లలో ధ్వంసము గావించారు.

బెల్జియం ముఖ్యపట్టణమగు బ్రస్సెల్సు విమానకేంద్రంపైనను చుట్టుప్రక్కలను శత్రువులు బాంబులవర్షం కురిపించారు. దీనివలన పెరుంతోమంది చనిపోయినారు. ఎన్నోయిండ్లు కూలిపోయినవి.

బ్రస్సెల్సుకు దక్షిణంగావున్న నివెల్లిస్‌వద్దనూ తూర్పునవున్న సింట్‌ట్రాండ్‌వద్దనూ, జర్మనులు విమానములనుండి గాలిబుంగలద్వారా దిగారు.

లగ్జెంబర్గులోని జెమిల్లీ రైల్వేస్టేషను శత్రువులచే ధ్వంసం చేయబడినది.

మిత్రమండలి సైన్యములు హాలెండు బెల్జియం దేశములలోనికి దిగుమతి అయినవి. హాలెండు బెల్జియంలలో సైన్యసమీకరణ చేయబడి శత్రువుల ప్రతిఘటన తీవ్రంగా జరిగినది.

**11 వ తేది**

డచ్చిసేనలు మ్యూస్, యుస్సెల్ నదులపైనున్న వంతెనలను శత్రువులు వుపయోగింపకుండునట్లుగా నిర్మూలించినవి. జర్మన్ సరిహద్దుకు 3 మైళ్లు దూరంలోని ఆర్న్‌హెమ్ పట్నంవద్ద జర్మనులు యుస్సెల్ నదిని చేరినట్లు వార్త వచ్చి... గాలి బుంగలనుండి దిగిన జర్మనుల ముట్టడించుటం ప్రారంభమైంది. శత్రుదాడి ఫలిత... హార్ట్‌హెల్ వద్ద నున్న విద్యానుపత్రి మ... పాలైంది.

70 జర్మను విమానముల పడగొట్టినట్లు డచ్చి సైన్యశాఖ ప్రకటించింది.

బెల్జియంలో విమానాశ్రయములపైని శత్రుదాడులు ఫలించడంలేదు. కారణమేమంటే ... దులు జరుగుటకు పూర్వమే విమానముల ...

కొరవ 10.వ పేజీలో

## హాలెండు పూర్తిగా లొంగి పోయింది.

జర్మనులు మోర్‌డిక్ వంతెనలను దాటి ... వంగా బాంబులవర్షము కురిపించి, తిరిగి రాటర్ ...మను 14 వ తేదీన పట్టుకొన్నారు. రాటర్ ...మ శత్రువుల వశమైందంటే, హాలెండు ఆయువు ...ట్టు వశమైందన్నమాట. ఈ సందర్భంలో ...ము సర్వనాశనము కాకుండా తప్పించడానికై ...ము, యికమీద ప్రతిఘటించడం నిష్ప్రయోజనమని, పోరాటము మానవలసినదని, సర్వ ...వింకెలుమాను గారు ఉత్తర్వు గావించారు. ...టు మాగిపోయినది.

...పోరాటములో నిమగ్నమైయున్న సై... ...వర్తించమనుగాని నౌకాదళములకు వర్తించ ...యింకా పోరాడుతవి.

...డైనను 'జీలాండు'లో పోరాటము ...ది.

కేవలం మనస్వంత బలంమీదనే ఆధారపడవలసివచ్చుటవలన దండయాత్రనుండి దేశమును రక్షింపజాలకపోతిమి" అని డచ్చి సర్వసైన్యాధికారి ప్రకటించాడు. దీనివల్ల సకాలములో మిత్రమండలివారు సైన్యసహాయము చేయలేదని తేలుచున్నది. సహాయము చేస్తామని ప్రకటించిన మిత్రమండలివారు యీలా ప్రవర్తించుట ఆశ్చర్యము కలిగించుచున్నది.

జీలాండులోని సేనలుతప్ప మిగతా డచ్చిసేనలన్నియు జర్మనీ సైనికాధికారుల శరణుజొచ్చినవనియూ, హాలండులోని శాంతిని సంరక్షించుటకై తగుయేర్పాటులను గావించుటను గురించి మాట్లాడుటకు హేగ్ నగరమునకు ప్రతినిధులను పంపవలయునని, హాలెండు ప్రధానసేనాని జర్మన్ అధికారులకు దిష్టుకు పంపినట్లు తెలుస్తున్నది.

## Postal Complaint.

## పోస్టల్ కంప్లైంటు.

నాయుడుపేట పోస్టుయిలాకానుండి మాటిమాటికి కంప్లైంట్లు వస్తున్నవి. సుర్రంకోండ, కామూరు రాపపాళెం మున్నగుచోట్ల పత్రికలు సక్రమంగా చేరడం లేదట. ఈవిషయం నాయుడుపేట పోస్టుమాస్టరు గారికి యిదివరకే వ్రాశాము.

కొందరు "మీలోపమా" అని వ్రాస్తున్నారు. మేము సక్రమంగా శుక్రవారంనాడు పోస్టు చేస్తున్నాము. చేరకపోవడము పోస్టల్ మిస్టేకేగాని మాదిగాదు.

సుర్రంకోండకు వికేటపోస్టుమాస్టరు చీటుకూడా సక్రమంగా రావటంలేదని వారు వ్రాస్తారు. పల్లెల్లో చీటుకు సరిగ్గా రాకపోయినా వచ్చినట్లు వాళ్ల పుస్తకంలో ఎవరో ఒకరు చేవ్రాలు చేస్తారు. ఇదే పెద్ద అలవాటు. తప్పు చేసినవాడికి సాయంచేయడం మరీతప్పు. ఈలా చేయకూడదు.

## గతవారం పోస్టల్ మిస్టీక్.

గత శుక్రవారం 10 తేది సాయంత్రం 4 గం॥కే పత్రికలన్నీ పోస్టుకు అందిచ్చాము. వారు శుక్రవారం పంపక శనివారం పంపినట్లు నాలూరుపేటవారు మాకు వ్రాసిన కంప్లెంటునుబట్టి మాకు తెలిసింది. ఈలా పోస్టల్ మిస్టీకులు విపరీతంగా ఉన్నవి.

### సార్టర్లు.

సార్టర్లు తప్పు విపరీతం గాఉంది. అసలు పోస్టాపీసులకే పోకుండా మధ్యలో నసింపవుతున్నవి కొన్ని. పోస్టల్ అధికారులు యీవిషయాల్లో తగినంత జాగ్రత్త పుచ్చుకోవడం లేదు.

మే నేజరు

"జమీన్ రైతు"

ఈదినం గూడా శుక్రవారమే పత్రికలు పోస్టు చేశాము.

# జమీన్ రైతు

**17-5-1940**

## భీకర యుద్ధజ్వాలలు.

———

ప్రపంచమంతా హెర్ హిట్లరును ఒక పెనుభూతంగా భావిస్తున్నది. ఒకనీతి, రీతి యీయన గావించే యుద్ధాలలో మచ్చునకైనా కానరాదు. ముందు వెనకాజూడకుండా, దయాదాక్షిణ్యం లేకుండా, యెంతటి రాక్షసకృత్యానికైనా కడంగుతాడు.

డెన్మార్కు నార్వేలపై దండెత్తుటకు ఏ కారణమైతే తెల్పాడో, అలాగే హాలెండు బెల్జియం లగ్జెంబెర్గులపై దండెత్తినప్పుడు గూడా తెల్పాడు. ఏమనీ హాలెండుదేశాల నాక్రమించి మిత్రమండలివారు జర్మనీపై దాడి వెడల నిశ్చయించినట్లు తనకు రూఢివార్త వచ్చిందనీ, ఆదేశాల తాటస్థ్య రక్షణార్థమై తన సైన్యా లాదేశముల నాక్రమించినవనీ. దీని నెట్టి వెర్రివాడైనా నమ్మగలాడా!

హాలెండును అయిదురోజులలో కాకే శాడండే యిక బెల్జియంనుకూడా దిగమ్రింగే సూచనలు అగుపడుతున్న యన్నమాట. "హాలెండువారి అస్త్రసన్యాసమునకు కారణము బలమైన శత్రువులతో హాలెండు వారొక్కరే పోరాడవలసి వచ్చుటయే" అని హాలెండు సర్వసేనాధిపతి ప్రకటించాడు. దీనివలన మిత్రమండలి వారు దారుణంగా శత్రువుల ప్రతిఘటిస్తున్నామని ప్రకటనలచేసినవి ఏమైనట్లు. ఇట్టి పరిస్థితిలో బెల్జియం గూడా జర్మనీక్రౌర్యానికి ఆహుతికాక తప్పదని తోస్తుంది.

బెల్జియంనుగూడా హిట్లరు జయించాడండే యిక బాల్కను రాష్ట్రాలలోని స్విట్జరులాండు మీద, పడ్డాడని చెప్పొచ్చు. తద్వారా యుద్ధం కేకత్తిపోతుంది. యుద్ధాగ్ని జ్వాలలు ప్రపంచాన్నంతా చుట్టి ముట్టేస్తవి.

ఇక మధ్యధరాసముద్రం సంగతి జూద్దాము. లక్షణాలు జూస్తే యిదంతాకూడా ఒక పెద్ద యుద్ధరంగంగామారేటట్లున్నది. మిత్రమండలి రాజ్యాలు జరుపుచున్న నిషిద్ధపదార్థాల కంట్రోలువిధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ యిటలీలో బ్రహ్మాండంగా బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనాలు జరుగుచున్నవి. మధ్యధరా సముద్రాధిపత్యమునకు యిటలీ కలవరిస్తున్నది. డార్డినెల్సు రేవులో యుద్ధనౌకలగూడా దించివున్నది. ఇక ఇటలీలోవుండుట క్షేమకరము కాదని, అమెరికా ప్రభుత్వం వారు అమెరికనులను దేశంవదలిపెట్టి రమ్మన్నారు.

ఇంకొకటి ముఖ్యమైన విషయం గమనించాలి. నిన్న మొన్నటిదాకా మునలోని అంటే, యిటున్న మొఖాన్ని అటుత్రిప్పే రష్యా గూడా, యేమనుకున్నదో యేమో, రోములో సమాధానానికి వచ్చింది. దీన్నిబట్టి యిటలీ, జర్మనీ, రష్యాలు ఒక రహస్యసమాలోచన గావించినట్లు, బాల్కను రాష్ట్రాలలో నిప్పు పెట్ట వుద్దేశించుచున్నట్లు కనబడుతుంది.

ఇప్పుడు మిత్రమండలి తహతహలాడటం జాస్తయింది. ఇది గత జలసేతుబంధనము లాంటిది. అసలింత దూరము హిట్లరును రానియ్యకుండా యిదివరకే జాగ్రత్త వహిస్తే యెంతో బాగుండేది. అస్ట్రియా ఆక్రమణ జరిగినది. అప్పుడుచూస్తూవూరుకుంది. జెకోస్లోవేకియా ఆక్రమణప్పుడు తానే వచ్చి మూనిక్ సంధి గావించింది. పోలెండు మీద దాడి వెడలినప్పుడు పోలెండునకు సహాయము శేస్తానని జర్మనీని బెదరించింది గాని, కంచిత్తు సహాయంగూడా జెయ్యలేదు. తీర డెన్మార్కు నార్వేలపై బడినపుడు సహాయానికి పూనుకుంది. ఇట్టి ఉదాసీనత వహించింది కాబట్టే, జర్మనీ హాలెండు దేశాలపై బడుటకుగూడ చులకనైంది. ఇప్పుడు హాలెండు లిగ్జెంబర్గుల జయించి బెల్జియంను పాదాక్రాంతము గావింప సిద్ధంగా నున్నది.

ఇప్పుడు సామ్రాజ్యాకాంక్షా తత్వము నెదుర్కొంటానంటుంది మిత్రమండలి. ఒక్క జర్మనీ విషయంలో గాకుండా యిటలీ అబిసీనియాపై దాడి వెడలినప్పుడు గూడ గమ్మున వూరుకుంది. స్పెయిన్‌లో ప్రజాప్రభుత్వము నాశనమౌతుంటే చూస్తూ వూరకున్నది. ఇది సామ్రాజ్యతత్వ విజృంభణను సహించుట గాదా? తత్ఫలితంగా యిప్పుడు బాల్కనురాష్ట్రాలలోయుద్ధ పుపొగ లేచింది. మంటలులేవ సిద్ధముగ నున్నవి.

ఇప్పుడు తహతహపడి ఈ జప్టు లో బ్రహ్మాండమైన రక్షణ యేర్పాటులు గావించింది. అలెగ్జాండ్రియా రేవులో బలిష్టయుద్ధ నౌకలు సిద్ధంగా నుంచింది.

అన్ని దేశాల మాదిరే బాల్కను రాష్ట్రాలగు యుగోస్లావియా, బల్గేరియా, రుమేనియా, దేశాలు టర్కీ నాయకత్వమున మిత్రమండలిగా నేర్పడి సంయుక్త ప్రతిఘటనకు సిద్ధంగా నున్నవి. జర్మనీ చర్యలపట్ల అసహ్యము హెచ్చుచున్న అమెరికా గూడా యుద్ధంలో కేరేటట్టున్నదని అమెరికన్ పత్రిక "టైమ్సు హెరాల్డు" వ్రాస్తున్నది. ఇకేమిగావాలి. అందరూయుద్ధ సన్నద్ధులై యున్నారు. ఏదొక క్షణాన తారసిల్లటం మాత్రం ఖాయం.

ఇక తూర్పు దేశాల స్థితి జూద్దాము. చీనా దేశము మూడేండ్లనుండీ యుద్ధరంగంగా మారిందనే సంగతి తెలిసినదే. మన భారతదేశము యేండ్లకొలదిగా అస్త్రసన్యాసులై వున్నారు. దీనికి కారణము బ్రిటిషు ప్రభుత్వపరిపాలనని వేరుగా చెప్పనక్కరలేదు. ప్రపంచమునంతా యిలా భీకర యుద్ధ ప్రచండవాయువు అమూలాల నుండీ యీమూలకు దారుణంగా వీచుతుంటే, ఆయుధ ముఖము నెరుగని భారతదేశముగతి యేమవుతుందోనే ప్రశ్న భారతదేశ నాయకులనందరికీ ఆందోళన కలిగిస్తున్నది.

ఇలాంటి విషమపరిస్థితులలో, తనపూర్వ ఉదాసీనత, ఉపేక్షఫలితముల నిప్పుడు చవి చూచుచున్న బ్రిటిషుప్రభుత్వమిప్పటికైనా, భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యము నొసగుట అత్యవసరము. తాము సామ్రాజ్యతత్వ నాశనమునకై పోరాడుచున్నామంటున్నారు గదా! భారతీయులు గూడా, స్వాతంత్ర్య మొసంగినచో మేము గూడా మీ ఆదర్శసాధనకై పోరాడుతా మంటున్నారుగదా! ఇక తమలాభం కొరకైనా యీ సదవకాశాన్ని ఉపయోగించుకొని, భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమిస్తేనేగాని యుద్ధజ్వాల లణగవని తెలుసుకొనుట భావ్యము.



## ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షుడు శ్యామసుందరరావు గారికి నిర్బంధ ఉత్తర్వు.

—✲—

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షుడు, శాసనసభ్యుడు, గంజాంజిల్లా కాదు - విశాఖపట్న జిల్లా ఇచ్ఛాపుర వాస్తవ్యుడు, ప్రజావాణి సంపాదకుడు, ఏ లా సా అఖిలభారత రైతు సభానిర్వాహకులలో నొకరు అయిన పుల్లెల శ్యామసుందరరావుగారు ఇచ్ఛాపురం వదలిపోరాదనీ, ఉపన్యాసాలివ్వగూడదనీ, స్థలం మార్చేటట్టుంటే జిల్లామేజస్ట్రీటుకు తెలుపాలనీ, 16 తేదిన శ్యామసుందరరావు మందసానుండి రాగానే ఇచ్ఛాపురంలో తాలూకా మేజస్ట్రీటు ఉత్తర్వు జారీచేశాడు.

గవర్నమెంటు ప్రకటనలో చెప్పినట్లు ఇంకా మూకరున్నారు కాబోలు?

# సాహిత్య మహత్త్వము:

—జొన్నలగడ్డ వీరరాఘవయ్య.

(అనువాదకుడు)

సాహిత్య మన జ్ఞానాక్షతభాగారము. భావములన్నింటిని వ్యక్తపరచుట కనువుగాని స్వసాహిత్యము లేనిభాషను దూషవతియుగ భిక్షుకరాలంటారు. ఒక భాషయొక్క శోభయు, వైభవము, మానమర్యాదలును, అభాషయొక్క సాహిత్యం మీదనాధారపడి యుంటాయి. ఒక జాతియొక్క గౌరవాగౌరవములు, ఔన్నత్యము, ధర్మాధర్మములు సాంఘిక వ్యవహారములు రాజనీతివిషయములు, ఆజాతియొక్క సాహిత్యమున ప్రతిబింబించుచుండును. సంఘముయొక్క పతనవికాసములను, సభ్యతాసభ్యతలను నిర్ణయించునది సాహిత్యమే. ఏజాతికి చక్కని సాహిత్యముండదో, ఆజాతిని అసభ్యజాతియనిగాని లేక అసంపూర్ణ జాతియనిగాని, అంటారు. ఒక దేశము సాహిత్యమును గాంచగనే ఆదేశముయొక్క భూతవర్తమాన కాలముల స్థితిగతుల వగతమౌతవి. మనుష్యుడు భోజనము మానివేసినను, తగ్గించినను, వాని శరీరమువ్వ డేశుష్కించి క్షీణోన్ముఖమౌతుంది. అటులనే మానసమునకు సాహిత్యరసాస్వాదన లేనిచో అది యేపనియు, చేయజాలక పోతుంది. శరీరమునందేయేభాగ మేదియు పనిచేయాలో దాన్ని చేయకపోతే ఆభాగమున కాశక్తి తగ్గుతుంది.

శరీరాభివృద్ధికి భోజన సామగ్రిఖాద్యము. మానసికాభివృద్ధికి సాహిత్యసేవ. కాబట్టి మనము మన దేహమును దుర్బలత రాకుండా కాపాడుకోవాలంటే సాహిత్యమును సేవించుటయు, సాహిత్యమును సేవించుటయు, సాహిత్యము నభివృద్ధి పొందించుటయు అవసరం.

వికృత భోజనమున శరీరము రోగగ్రస్థమైతుంది. ఆదేవిధమున వికృత సాహిత్యసేవచే మానసము వికారగ్రస్థమౌతుంది. స్వచ్ఛసాహిత్యసేవ మీదనే మానసవికాస మాధారపడియున్నది. మనము అన్ని సభ్యదేశములతో సమానగౌరవం పొందాలంటే శ్రమించి, ఉత్సాహంతో, సత్సాహిత్యోత్పాదనానికిన్ని, ప్రాచీన సాహిత్య రక్షణకున్ను పాటుపడాలి. అట్లుగాక, మానసిక జీవితమును హత్యచేసి వర్తమానస్థితిలోనే పడియుండాలంటే సాహిత్య నిర్మాణాశంబగము విసర్జించాలి.

ఒకమారు కండ్లుతెరచి జాతీయులవైపు చూడండి. సాహిత్యము సాంఘిక, రాజకీయ పరిస్థితులలో ఏలాంటిమార్పు కల్గించినదో మీకు గోచరిస్తుంది. సాహిత్యాంతర్గతశక్తి ఖడ్గములకును ఫిరంగులకును, బాంబులకును లేదు. ఐరోపాయందు ధార్మిక హానికరములగు విషయములను సాహిత్యమే పెకలించును. స్వాతంత్ర్య బీజముల సాహిత్యమే నాటెను. వ్యక్తిస్వాతంత్ర్య భావముల కల్గించి పెంచినదియునదిదే. పరాసుదేశంలో ప్రజారాజ్యవాంఛను కల్గించిందెవరు? పాదాక్రాంతయగు "ఇటలీ"యొక్క మస్తకమునెత్తుకొనునట్లు చేసిందెవరు? సాహిత్యమేగదా? మృతుని పునర్జీవితునిగ జేయుటకును, పతితుల నుద్ధరించుటకును, ఏసాహిత్యము పాటుపడునో, అట్టి సాహిత్యోత్పాదనకును, సాహిత్యవర్ధనకు, ఏజాతి ప్రయత్నించదో, అది యజ్ఞానాంధకారమగ్నమగు జాతియని భావించాలి. ఎవడు సమర్థుడైకూడ మహత్త్వశీలయగు సాహిత్యాభివృద్ధికి పాటుపడడో, సాహితీసేవ చేయడో, సాహిత్యమును ప్రేమించడో అట్టివాడు సాంఘికద్రోహి, జాతిద్రోహి, ఆత్మద్రోహియని చెప్పవచ్చును.

ఒకొక్కప్పుడు సర్వతోముఖాభివృద్ధి చెందినభాష తనదైశ్వర్యబలమున నితరభాషలపై తన ప్రభుత్వము స్థాపించుకొనును. పరాసుభాష, జర్మనీ, రష్యను, ఇటలీ, భాషలపై చాలకాల మధికారం వహించింది కదా! ఆంగ్లభాషసైతం ఫ్రెంచి, లాటిన్ భాషల అధికారానికి లొంగింది. రాజకీయాధికార పరివర్తనలచే, తరచు విపత్తి మార్పులు కలుగుతాయి. విజయముగాంచిన జాతులు పరాజయము గాంచిన వారిభాషను నిరాదరణతో చూచెదరు. కాని ఆ నిరాదరణ సెదిర్చడం కష్టంకాదు. లాటిన్ ఫ్రెంచిభాషల మాయాజాలములలో జర్మనీ, రష్యా, ఇటలీ ఇంగ్లీషుభాష లెంతకాలమో దగుల్కొనియుండెడవంటివి. కాని ఆమాయాజాల విచ్ఛేదము చాలా కాలంక్రితమే జరిగినది. వారిప్పుడు తమతమ సాహిత్యాభివృద్ధి నొనరింప కోరుచున్నారు. పారపాటునకైనా పరభాషలలో గ్రంథరచన చేయుట తమభాషయు, తమసాహిత్యము, జాత్యభివృద్ధికి దేశాభివృద్ధికి ఘనమని గ్రహించారు. విజాతీయ భాషలందుపార పాండిత్యము గడించినను, ఉత్కృష్ట గ్రంథరచన మొనర్చినను తమ వ్యాకరణమునకట్టి లాభదాయకంగా నుండదు. తనతల్లి నిస్సహాయ దరిద్రావస్థలో బడియుండ, నిరాదరణతో చూచుచు, పరులమాతను సేవించు యువకునకు నేలాంటి ప్రాయశ్చిత్తం చేయాలో మనుయాజ్ఞవల్క్య ఆపస్తంబులకే తెలియాలి.

అట్లని పరభాషల పఠించుట దప్పనరాదు అవసరానుకూలముల ననుసరించి, అవకాశము లభించుచో, జ్ఞానార్జనమున కొకటిగాదు. ఎన్ని పరభాషలనైనను నేర్వవచ్చును. ఏభాషను ద్వేషించరాదు. ఎచ్చటెచ్చట జ్ఞానముండునో, ఆ జ్ఞానమును గ్రహించవలసిందే. కాని స్వసాహిత్యానికి, మాతృభాషకు, ప్రాధాన్యం యివ్వాలి. ఏలనంటే తన యొక్కయు తన దేశముయొక్కయు తనజాతియొక్కయు ఔన్నత్యము తన సాహిత్యం మీదనే ఆధారపడి యున్నవి. జ్ఞానప్రదమగు రాజకీయ భాష అంతర్జాతీయ భాషగా నుండవలసిందే.

స్వభాషాభివృద్ధి ఎట్టులాచినను మానవుని పరమధర్మము.

---

## కొత్త పావలాలు

ఇవి యీ నెల 1 వ తేదీనుండి అమలులోకి వచ్చినవి. బరువులోను ఆకారంలోను పాతపావలాలను పోలియుంటవి. ఇక ముందు వచ్చేవన్ని యీ రకపు పావలాలే. పాత పావలాలు గూడా చెల్లుతుంటవి.

---

## శాసన సభ్యుల జీతం

మద్రాసు శాసనసభ్యుల జీతములు నెప్పటే యుంటవి ప్రభుత్వంవారింకా యెట్టినిర్ణయము జరుపలేదని అధికారరీత్యా తెలియుచున్నది.

---

## పోలీస్ స్టేషనులో దోపిడి

మదరాసులోని సైదాపేట పోలీసు స్టేషనులో యీ 1 వ తేదీన రు 800 ల నోట్లు దోపిడీ జరిగింది.

---


## రూ. 250 బహుమానము


వశీకరణ యంత్రము: ... రు 2-13-0; రాగిది రు 1-15-0; బంగారుది రు 5-8-0.

లక్ష్మీ యంత్రము: ఈ యంత్రము ధరించిన వ్యాపారములలో ... లాటరీ, పరీక్షలు, ... నవగ్రహములను శాంతిపరచును. అదృష్ట వంతుని జేయును. ... రు 2-13-0. రాగిది 1-15-0, బంగారుది రు 5-8-0 లు.

గమనిక: ఫలించలేదని రుజువు చేయువారికి రూ 250 లు బహుమానమివ్వబడును, ...



**American Mismerism House,**
*Post Box No. 27 (Z. R. N.) Amritsar (India)*




కాకర్ల కామాక్షయ్యగారి

## పక్షవాత నివారణ డిపో.

మా ధనదేశ్వరి గుళికలు పక్షవాతం, ... వాతం, ... 

8 కోజాలకు ధనదేశ్వరి గుళికలు,

తైలం, కంటేనరు రు 6—0—0



రిజిష్టరు 2480


కాకర్ల వెంకటప్పయ్య. నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
కాకర్లవారివీధి, ... నెల్లూరు.

## రామకృష్ణ ఖాదీభాండారం

★ ట్రంకురోడ్డు— నెల్లూరు. ★

మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. పన్నములు, ... అన్నిరకాలవి ... నేయించి ... 

... జగన్నాథం,
ప్రొప్రయిటరు.



సర్వాంగసుందరి సకలాంధ్ర దేశానికి ఈ నెలలో స్వాగతమిస్తుంది.
ఆమెను దర్శించండి. ఆనందించండి. తేది ఎదురు చూడండి.

# సుమంగళి

A B.N.REDDI - RAMNOTH - SEKAR - PRODN.

DIRECTED by B.N.REDDI
a VAUHINI PICTURE
DISTRIBUTED by VAUHINI

MADE AT NEWTONE STUDIO

SEKAR

## గుడ్డిదర్బారులో

### ఎవరన్నా చెప్పగలరా?

నాయుడుపేట యిలాకా తల్లంపాడుకు చెందిన టపాగుడిశెలకు సమీపంలోనుండే షావూరు యం 18-0 సినిమ్యా యాలం బంజరు భూమిని పట్టాను పొందుటకు ఎస్టేటు కెందుకు చేలు దరిలిస్తారు, నాను ఏదో సమ్మర్ర్ర్థ్ ఆకు పెన్స్ హాస్కుకింద అధికారం కలిగేట్టు చేస్తానని మద్రాసు పెద్దమనిషిదగ్గర రు 500 లు మాకేసి దున్నుకొనుటకు అధికారం యిచ్చిన కంకణాయి ఎవరో చెప్పగలరా?

పై మొత్తంలో ముప్పాతిక భాగం నాకు వాక్కున్నదని దృఢపరుస్తూ రు 100 లు బెల్లం మాదిరి భక్షించి గట్టున త్రేపి కంకణాయిదగ్గర గుడ్డు ఆపహరించిన ఆ పారవందికొక్కు ఎవరో చెప్పగలరా?

అదిలేకుండా ఇదిలేకుండా ఆఘాంతం గ్రంగేస్తామని కానుకొనియుండి యూహించగా కొత్త రాజ్యాల స్వాధీనమైపోతున్న ఈ దినగడ్డను మాంచి కన్నీళ్లు కారుస్తూ మిటుకరిస్తున్న ఆ యమకకాపవయ్య ఎవరో చెప్పగలరా?

—ఆకాశవాణి.

## పోలంపాడు స్కూలు నిర్యాణం.

—

"నీచేతను నాచేతను" అన్నట్లు సుబ్బరామయ్య చేతను, విద్యాశాఖ వారిచేతను సుబ్బయి ఏండ్లుగానున్న మాస్కూలు మరణించిది.

కొడీగా చదువుకొనడానికి 60 మంది చిన్న మాగ్రామంలో బిడ్డలు మరణించిందంటే ఎవరిలో పనీ విద్యాశాఖవారు అంతమాత్రం విచారించక పోవటం దురదృష్టము.

ప్రెసిడెంటుగారు శ్రద్ధవహించితముగా తిరిగి వెట్టుకేసి మా బిడ్డలకు చెంసరాలు వచ్చే మార్గం ఏర్పాటు చేయమంటాము.

—తల్లిదండ్రులు.

—

## కందుకూరు

ఈతాలూకా కాంగ్రెసు సంఘ సాధారణ సమావేశం యీనెల 13వ తేదీన సాయంత్రం 4 గంటలకు కాంగ్రెసు కార్యాలయములో జరుగును. ఈసంధానమున సత్యాగ్రహ సంఘంగా మార్పుట మొదలగునవి చర్చించబడును.

—క. శేషగిరిరావు,
ప్రధాన కార్యదర్శి

ఆంధ్రదేశమంతటా

# ఈ నెల 31 తేదీన విడుదల!

నిండు పున్నమినాటి పండు వెన్నెలలో చల్లదనం వున్నది కాని — దివ్యసౌరభం వున్నదా?

అతిభక్తితో దేవార్చనకై నీరాజనం సమర్పించే కర్పూర గుళికలలో చల్లదనమూ, దివ్యసౌరభమూ వున్నవి గాని-కోమలత్వం వున్నదా?

సేదదీర్చి మానవులకు హాయి గొలిపే మలయ పవనాలలో చల్లదనమూ, దివ్య సౌరభమూ, కోమలత్వమూ వున్నవి గాని, మధురత్వం వున్నదా?

ఈ సర్వ సద్గుణాలతో విలసిల్లేది మధురమయ కవిత్వంమాత్రమే నంటాడు ఒక మహాకవి- ఈ మధురమయ కవిత్వంతో సరిసమాన మైనదే కాలచక్రం.




— తారాగణం —

లక్ష్మీరాజ్యం, ఉమాదేవి, బందా కనకలింగేశ్వరరావు, నాట్యకళా ప్రపూర్ణ ముంజులూరి కృష్ణరావు, నెల్లూరు నగరాజారావు, కాశీ చెంచు, విద్వాన్ నటేశం, సుబ్బరామిరెడ్డి, రమణారెడ్డి మొదలయినవారు.

డైరక్షన్: గోపాలరావు : రామగోపాల్

ఛాయాగ్రహణం. టి. కే. వెంకట్రామన్

శబ్దగ్రహణం: కే. రామచంద్రన్

ఆర్టు: గోలేకర్

మ్యూజిక్: ప్రభల సత్యనారాయణ

*Producers:*
The Naveena Bharath Pictures Ltd. *St' Thome High Road, Mylapore, Madras.*

... N. V. Ramanaidu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore.